కార్యకర్తలకు అండగా ఉంటా

● మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

అంజిరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ రూరల్, ఏప్రిల్ 2: బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హామీ ఇచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మండల పరిధిలోని రామలక్ష్మీపురం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అన్నేం అంజిరెడ్డిని బుధవారం మల్లయ్యయాదవ్ పరామర్శించారు. అనంతరం వెన్నుముక సంబంధిత సమస్యతో బాధపడుతున్న మండల పరిధిలోని ఎర్రవరానికి చెందిన మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే.ఉద్దండును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల మృతిచెందిన మేళ్లచెర్వు భద్రమ్మ, పోయిల రమాదేవిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేశ్, మాజీ సర్పంచులు పొట్ట కిరణ్, దొంగల లక్ష్మీనారాయణ, శెట్టి సురేశ్‌నాయుడు, గంటా శ్రీనివాస్‌యాదవ్, అన్నేం వెంకట్‌రెడ్డి, జిల్లా బోసు బాబు, పోశం పూర్ణయ్య, వట్టెం వెంకటేశ్వర్లు, పోశం కొండల్, గడ్డం వేణు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సృజనాత్మకతలేని విద్య వ్యర్థం

● తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్

జ్ఞాపకాల హరివిల్లు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జూలూరి గౌరీశంకర్ తదితరులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 2: సృజనాత్మకత లేని విద్య వ్యర్థమవుతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. కోదాడ పట్టణ పరిధి కోమరబండ శివారులోని తేజ విద్యాలయ 10వ తరగతి విద్యార్థులు రచించిన 'జ్ఞాపకాల హరివిల్లు' పుస్తకావిష్కరణలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. తాము నడయాడిన నేలను, సంస్కృతిని, కళలను, ప్రకృతిని, పర్యావరణాన్ని అర్థం చేసుకున్న విద్యార్థులు ప్రతి పోటీలో రాణిస్తారని తెలిపారు. ప్రతి స్కూల్ నుంచి ఇలాంటి పుస్తక రచనలు రావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పఠనాసక్తి పెంపొందించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, పాఠశాల డైరెక్టర్ ఉస్తేల రమాసోమిరెడ్డి, నాగుబండ రంగ, వేముల వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి, కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my clients **Mr. S.Gangaiah,** this notice is hereby given to the general public that my client is the owner of the property being House bearing No. 3-160/1/A/1 (PTI No. 1043401806) with built up area of Ground Floor 1230 Sft., RCC, admeasuring 245.33 Sq.Yds. in Survey No. 252, situated at Pillalamarri Village, under Suryapet Municipality, Nalgonda District, having purchased the same vide Registered Sale Deed bearing Doc. No: 5626 of 2024, Dated 20-04-2024 from Mr. V.Venkateshwarlu.

It is informed to the general public that, my client has lost/misplaced the original link title documents of the property i.e., Registered Agreement of Sale cum General Power of Attorney bearing Doc. No: 385 of 2009, Dated 09-01-2009 in favour of Mr. K.Jagjivan and Registered Sale Deed bearing Doc. No: 3895 of 2009, Dated 20-06-2009 in favour of Mrs. M.Santoshi Matha and the same are not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Original Title Deeds, mayreturn the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within **10 days** from the date of publication of this notice with relevant documents in support of their claim.

Sd/- SRIRAM REGANI, Advocate
Flat no # 307, MNK'S Vittal's Central Court,
New Bhoiguda, Secunderabad, PIN Code - 500 003,
Contact # 9849781090.
Date: 01-04-2025

'సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి'

సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 2: ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో సైబర్ నేరాలు పెరుగుతున్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలు జరిగినట్లు గుర్తించిన వెంటనే 1930 నంబర్‌కు కానీ, సైబర్ క్రైమ్ సైట్‌ను కానీ సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసుల సహాయం కోసం 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎస్ఐ ప్రవీణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
భారత్ సరకార్ కా ఉద్యమ్
ఎక్ పరివార్ ఎక్ బ్యాంక్
జోనల్ కార్యాలయం: ఇం.నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468,
మొదటి అంతస్తు, వినూత్న పిట్టీస్ మెజెస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్.

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) స్థిరాస్తుల కొరకు)

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత(లు) **మెసర్స్ ఆఫ్ హోమ్ హోటల్స్ & రిసార్ట్స్ (సూర్యాపేట) ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని డైరెక్టర్లు శ్రీ చుక్కపల్లి కోటేశ్వర రావు తండ్రి స్వర్గీయ సిహెచ్ రాధాకృష్ణ మూర్తి, శ్రీ రామిరెడ్డి మాధవ రెడ్డి, తండ్రి రామిరెడ్డి విన్న నరసింహ రెడ్డి మరియు శ్రీమతి అతియా సుల్తానా భర్త మహ్మద్ గౌస్ ఖాన్** వారికి **04-01-2025 తేదీనాటి డిమాండ్ నోటీసు** జారీ చేసి సదరు నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 12,87,20,019/- (పన్నెండు కోట్ల ఎనభై ఏడు లక్షల ఇరవై వేల పందొమ్మిది రూపాయలు మాత్రమే) ప్లస్ 03-01-2025 వరకు లెక్కించని వడ్డీ** మరియు దానిపై వడ్డీ @12.80% (2% అపరాధ వడ్డీతో సహా) 04-01-2025 నుండి వర్తింపుతో ప్లస్ ఖర్చులు, వ్యయాలు, మరియు ఇతర చార్జీలతో సహా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ (లు) సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **02-04-2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు పైన తెలిపిన సదరు మొత్తం కొరకు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క చార్జీకు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

బ్యాంక్‌కు తాకట్టు పెట్టబడిన మరియు బ్యాంకుచే **స్వాధీనం చేసుకోబడిన** ఆస్తుల వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఆస్తి వివరాలు: తెలంగాణ, సూర్యాపేట జిల్లా, సూర్యాపేట మండలం మరియు మున్సిపాలిటీ, పిల్లలమర్రి గ్రామం, ఇంటి ఆవరణ నెం.8-2-684/118/8/ఎ, సర్వే నెం.504 వద్ద గల, భూమి మరియు దానిపై ప్రతిపాదిత భూమిపై లీజు హోల్డ్ హక్కుల ఈక్వటబుల్ మార్ట్‌గేజ్. ఆస్తి యజమాని **మెసర్స్ తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్** మరియు దానిని 17-11-2021 తేదీనాటి అన్‌రిజిస్టర్డ్ లీజు అగ్రిమెంట్ ద్వారా మెసర్స్ ఆఫ్ హోమ్ హోటల్స్ & రిసార్ట్స్ (సూర్యాపేట) ప్రైవేట్ లిమిటెడ్ కు లీజుకు ఇవ్వబడినది. భూమి విస్తీర్ణం 15100.847 చ.గజాలు అనగా ఎక.3-4.8 గుంటలు, **సరిహద్దులు: ఉత్తరం:** ఇతరుల భూమి, **దక్షిణం:** జాతీయ రహదారి NH 65, **తూర్పు:** ఐఒసి పెట్రోల్ బంక్, **పడమర:** ఇతరుల భూమి. **CERSAI అసెట్ ఐడి: 200069148005**

ప్లాంట్ & మెషినరీ, మెషినరీ స్పేర్స్, ఎక్విప్‌మెంట్ టూల్స్ & యాక్సెసరీస్, ఫర్నిచర్, ఫిక్చర్లు, వాహనాలు మరియు అన్ని ఇతర చరాస్తుల (ప్రస్తుత మరియు భవిష్యకు రెండింటికి సంబంధించినవి)తో సహా స్థిరాస్తులు మరియు అసెట్లు యావత్తు తనఖా ద్వారా మొదటి చార్జ్.

ఏవేని రుణగ్రహీత ఆపరేటింగ్ క్యాష్ ఫ్లోస్, బుక్ డెట్స్, రిసీవబుల్స్, కమిషన్స్, రెవెన్యూస్ మరియు ప్రస్తుత మరియు భవిష్యత్తులో రుణగ్రహీతచే ఉత్పన్నమయ్యే వాటిపై మొదటి చార్జ్.

ప్రదేశం: హైదరాబాద్ సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది: 02-04-2025 బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, **KASIREDDY RAMADEVI, W/o.** Kasireddy Narsimha Reddy, R/o. 7-179/6, 'X' Road, Thirumalagiri (V) & (M), Suryapet (D), Telangana - 508 223. My Passport Recorded as KASIREDDY RAMADEVI, W/o. Narsimha Reddy. My Education all Certificates mentioned MOOLA RAMADEVI, W/o. Narsimha Reddy. Now I am declaring that My Name is **MOOLA RAMADEVI.**

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ సల్లగూండ.

సల్లగూండ : 9182777626	సల్లగూండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	ఉమ్మడారం : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	తాటిపర్తి : 9182777638

సర్వాయి పాపన్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

సూర్యాపేట, ఏప్రిల్ 2: సమాజంలోని అన్యాయాలపై వీరోచితంగా పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు, బీసీ సంక్షేమాధికారి శ్రీనివాస్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్నకు నివాళి

గరిడేపల్లి: బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా మండలంలోని పొనుగోడు గ్రామంలో గౌడ యువత ఆధ్వర్యంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఎ.కర్ణాకర్‌గౌడ్, బత్తిని రాంబాబుగౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: వెలిశాలలో పాపన్న వర్ధంతిని నిర్వహించారు.కార్యక్రమంలో కుంభం సతీశ్ గౌడ్, దూపటి రాములు, ఆకుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం మండలాధ్యక్షుడు తునికి సాయిలు గౌడ్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పులుసు వెంకటనారాయణగౌడ్, గుండగాని అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: తెలంగాణ జై గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామిగౌడ్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.దేవత్ కిషన్, జలగం సత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

కోదాడలో పరీక్షలు ముగియడంతో మిఠాయిలు తినిపించుకుంటున్న విద్యార్థినులు

సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 2: గత కొన్నిరోజులుగా జరుగుతున్న పదో తరగతి పరీక్షలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు పరీక్షకు 11,912 మంది విద్యార్థులకు గానూ 11,885 మంది హాజరుకాగా 27 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను సమగ్ర శిక్ష స్టేట్ అడిషనల్ డైరెక్టర్ రాధారెడ్డి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 4 ప్రత్యేక స్క్వాడ్ బృందాలు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పలు కేంద్రాలను పరిశీలించారు. కాగా, పరీక్షలు ముగియడంతో హాస్టళ్లలో ఉండే విద్యార్థులు స్వగృహాలకు తరలివెళ్లారు.

డీఎస్పీ రవిని సస్పెండ్ చేయాలని రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న చక్రయ్య కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

నూతనకల్, ఏప్రిల్ 2: మండలంలోని మిర్యాల గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెంచు చక్రయ్య గౌడ్ హత్య విషయంలో నిర్లక్ష్యం వహించిన సూర్యాపేట డీఎస్పీ రవిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై చక్రయ్య కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రయ్య భార్య జయమ్మ, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మాట్లాడుతూ చక్రయ్య ప్రాణానికి హానీ ఉందని ముందే చెప్పినా డీఎస్పీ పట్టించుకోలేదని ఆరోపించారు. చక్రయ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాగా, ఇన్‌చార్జి సీఐ రఘువీర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి న్యాయం చేసే విధంగా ఎస్పీతో మాట్లాడుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

'ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి'

ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు

కోదాడ, ఏప్రిల్ 2: ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బొల్లు ప్రసాద్, దొడ్డ వెంకటయ్య, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, సత్యనారాయణ రెడ్డి, ఉదయగిరి, నాయకులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ఉత్పత్తులపై అవగాహన

మహిళలకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త సుగంధి

గరిడేపల్లి, ఏప్రిల్ 2: షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళికలో భాగంగా మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో 30 మంది మహిళలకు చిరుధాన్యాలతో విలువాధారిత ఉత్పత్తులపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.నరేశ్, కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మాలతి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ పాండురంగారావు

కోదాడ రూరల్, ఏప్రిల్ 2: మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన నిరుపేద నర్రా మాలతి కుటుంబానికి బుధవారం డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు రూ.15 వేలు, నర్రా మాధవరావు, నర్రా స్వామి, నర్రా ప్రవీణ్ కలిసి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నంబూరి లక్ష్మయ్య, నల్లూరి రవి, లెక్కల శ్రీనివాస్, వీరపునేని కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

నడిగూడెం, ఏప్రిల్ 2: మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి మాట్లాడుతూ రసాయనాలు వాడి పంటలు సాగు చేస్తే అనేక రకాల జబ్బులు వస్తాయని, ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు చెప్పి ప్రకృతి వ్యవసాయం చేపట్టేలా చూడాలని అన్నారు. ప్రిన్సిపాల్ సాయిఈశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 2: స్త్రీ శక్తి జాతీయ పురస్కారం అందుకున్న ఎంపీడీఓ పిండిప్రోలు లావణ్యను 'విన్నపం ఒక పోరాటం' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సారెడ్డి సోమమ్మ, ఏపీఓ శైలజ, సీసీ పరిమళారాణి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చీరల పంపిణీ

గరిడేపల్లి, ఏప్రిల్ 2: సమాజ సేవే లక్ష్యంగా వాసవీ క్లబ్ పనిచేస్తుందని గ్రేటర్ వాసవీ క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీశ్‌కుమార్ అన్నారు. కోదాడ వాసవీ క్లబ్ రీజినల్ చైర్మన్ బోలేద భరత్ పుట్టినరోజు సందర్భంగా వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో గరిడేపల్లిలో పేద మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి పుష్పలత, ఇలింద్ర సురేశ్, తాటికొండ లక్ష్మణ్‌గుప్తా, శ్రీరంగం ప్రసాద్, కందిబండ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

చింతలపాలెం, ఏప్రిల్ 2: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అంతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పీక్లా నాయక్ తండాలోబుధవారం ర్యాలీ నిర్వహించి సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని, అపరిచిత నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లకు, ఫోన్లకు స్పందించవద్దని సూచించారు.

దేవాలయ భూముల వేలం

నూతనకల్, ఏప్రిల్ 2: మండలంలోని మిర్యాల గ్రామంలో గల సీతారామచంద్ర స్వామి దేవాలయ భూముల వేలం పాటను బుధవారం ఆలయ ఆవరణలో నిర్వహించారు. దేవాలయ భూములు 102 ఎకరాలు కాగా రూ. 5 లక్షలకు దరిపెల్లి వెంకన్న అనే వ్యక్తి సాగు చేసేందుకు వేలం పాటను దక్కించుకున్నారు.. సమస్యాత్మక గ్రామం కావడంతో నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

నిరుద్యోగుల కోసమే 'రాజీవ్ యువ వికాసం'

సూర్యాపేట, ఏప్రిల్ 2: నిరుద్యోగ యువత కోసమే ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని, అర్హులందరికీ పథకం వర్తించేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, డీపీఎం, ఏపీఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజీవ్ యువ వికాసం, ఉపాధి హామీ పనులు, పెన్షన్స్, సెర్ప్, ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం అందరికీ అందేలా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4,549 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని, ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. మహిళా సంఘాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా సంఘాలకు మాస్టర్ ట్రైనీల ద్వారా ఎంబ్రాయిడరీ, నూతన స్టిచ్చింగ్ విధానాలు నేర్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.త

రేషన్ షాపును తనిఖీ చేసిన కలెక్టర్

జిల్లా వ్యాప్తంగా 610 రేషన్ షాపుల్లో బుధవారం నాటికి 1.24 లక్షల మంది లబ్ధిదారులకు 2,500 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని నంబర్ 14 రేషన్ షాపును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా బియ్యం నాణ్యతపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాంబాబు, డీటీ నాగలక్ష్మి ఉన్నారు.

ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు

● ఎస్పీ నరసింహ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 2: గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు పోలీస్ శాఖ సేవలను మరింత చేరువ చేసేందుకు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్పీ కె.నరసింహ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని సూర్యాపేట పట్టణ పరిధిలో ఉన్న రాజీవ్‌నగర్, చివ్వెంల మండలంలోని ఎంజీ నగర్ తండా, నాగారం మండలంలోని వర్ధమానుకోట, మద్దిరాల మండలంలోని గుమ్మడవెల్లి, మునగాల మండలంలోని కలకోవ, కోదాడ టౌన్ పరిధిలోని లక్ష్మీపురం, మేళ్లచెర్వు మండలంలోని వేపలమాదారం, గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామాల్లో బుధవారం పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పౌరులు ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకునేలా చట్టాలపై అవగాహన కల్పించడం, చట్టాన్ని ఉల్లంఘించి ఇతరులపై, ఆస్తులపై దాడులు చేయవద్దని తెలియజేయనున్నట్లు వెల్లడించారు. అవగాహన లోపంతో నేరాలకు పాల్పడి జీవితాలను జైలు పాలు చేసుకోవద్దనే విషయాలను వివరించడంతో పాటు గ్రామాల్లో అలజడి వాతావరణం, సమస్యలు సృష్టించే వారిలో మార్పు తీసుకురావడం జరుగుతుందన్నారు. సామాజికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని నిర్మూలించడం కోసం గ్రామాల్లో శాంతి యుత వాతావరణం కల్పించి పోలీసు సేవలు అందించేందుకు ఈ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం దోహదపడుతుందన్నారు. దీని కోసం గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్కిల్ పరిధిలోని ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలో డీఎస్పీ స్థాయి అధికారి అందుబాటులో ఉండేలా చూస్తూ పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే